నేటి నుంచి టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



భీమడోలులోని ప్రత్యేక శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న ఎంఈవో 1 ఈదుపల్లి శ్రీనివాసరావు



భీమడోలులో విద్యార్థులకు ప్రేరణ సందేశాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ (ఫైల్)

భీమడోలు: పదో తరగతి, ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నుంచి జూన్ 3 వరకు పదో తరగతి, ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. అందుకు తగ్గట్లుగా అధికారులు తగు ఏర్పాట్లు చేశారకు. మండలంలోని భీమడోలు, పోలసానిపల్లి గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయనున్నారు. భీమడోలు ఉన్నత పాఠశాలలో టెన్త్ పరీక్షలు, పోలసానిపల్లిలో టెన్త్, ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. అనుత్తీర్ణులైన పదో, ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. టెన్త్ పరీక్షల్లో ఎక్కువగా లెక్కలు, సైన్స్ సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారు. వారికి ఫలితాలు విడుదలైన నాటి నుంచి ఫెయిల్ వారికి సంబంధిత పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించి వారికి చక్కని తర్ఫీదును అందించారు. గతంలో మాదిరి కాకుండా టెన్త్ ఫెయిల్ విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైయితే వారికి రెగ్యులర్‌గా పాసైనట్లు వారికి సర్టిఫికెట్లు జారీ చేయనున్నారు. దీంతో వేసవిలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు ఫెయిల్ అయిన విద్యార్థులు ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రత్యేక తర్ఫీదును అందించారు.



గుండుగొలనులోని ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న విద్యాశాఖాధికారులు (ఫైల్)

టెన్త్ 450 మంది, ఇంటర్ 1000 మంది

మండలంలోని టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు 450 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలను సుమారు 1000 మంది పరీక్షలు రాయనున్నారు. గురువారం పరీక్షా కేంద్రాల్లో విద్యాశాఖ సిబ్బంది హాల్ టిక్కెట్లను బెంచీలపై వేశఋూరు. మండల కేంద్రాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా వారి పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు బస్సులను ఆ రూట్లలో సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల్లో వేసవి రీత్యా తాగునీటి, వెలుతురు, ఫ్యాన్లు, లైట్లు సమస్య లేకుండా ఏర్పాటు చేశారు. టెన్త్ పరీక్షలు నుంచి ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కాక విద్యార్థులు గంటముందుగానే కేంద్రానికి చేరుకోవాలి. ఇంటర్‌లో జూనియర్ ఇంటర్ పరీక్షలు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరపు పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటలకు పరీక్షలు జరుగుతాయి. వీటిలో పాటు బెటర్‌మెంట్ పరీక్షలను విద్యార్థులు రాయనున్నారు. పరీక్షలు జూన్ 1న ముగిస్తాయి. పదో తరగతి పరీక్షలు ఈనెల 24న ప్రారంభమై జూన్ 3న ముగుస్తాయి.

ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దు

ఇటీవల భీమడోలు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి సప్లిమెంటరీ ప్రత్యేక శిక్షణ తరగతులను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సందర్శించారు. మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయినా విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దు.... ధైర్యంగా ఉండాలని, భయం జోలికి పోవద్దని, ఎందరో పదో తరగతి ఫెయిల్ అయినప్పటికీ సప్లిమెంటరీ పరీక్షలను ఛాలెంజ్‌గా తీసుకుని పాసై దేశ అత్యుత్తమ ఉద్యోగాలు సాధించిన వారు ఎందరో ఉన్నారని ఆయన విద్యార్థులకు ప్రేరణ సందేశాన్ని నింపారు. ఈ ప్రేరణ సందేశం విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి



పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశాంభీమడోలు ఉన్నత పాఠశాలలో 239 మంది, పోలసానిపల్లిలో 210 మంది పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని నేరుగా పరీక్షా కేంద్రానికి వెళ్లవచ్చు. పరీక్షల్లో ఎటువంటి మాస్‌కాఫీయింగ్ జరగకుండా ఫ్లెయింగ్ స్క్వాడ్‌లను నియమించాం. భీమడోలు, పోలసానిపల్లి కేంద్రాలకు 24 మంది ఇన్విజిలేటర్లును నియమించాం.

– ఈదుపల్లి శ్రీనివాసరావు, ఎంఈఓ

క్లుప్తంగా

స్ట్రాంగ్ రూమ్ తనిఖీ



స్ట్రాంగ్ రూమ్ వద్ద రిజిష్టర్‌ను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్, ఆర్ఓ బీ.లావణ్యవేణి

దెందులూరు: సీసీకెమెరాలను, వీడియోఫుటేజ్‌లను ప్రతి రోజూ మూడు సార్లు పోలీస్ భద్రతా సిబ్బంది తనిఖీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ బీ.లావణ్యవేణి ఆదేశించారు. గురువారం దెందులూరు నియోజకవర్గ పోలింగ్ బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. మూడంచెల భద్రతను పరిశీలించారు. రిజిష్టర్లు తనిఖీ చేసి పర్యవేక్షణాధికారిగా సంతకం చేశారు. కౌంటింగ్ వరకు మూడంచెల భద్రతా వ్యవస్థ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చారు.

కీటక దశలోనే దోమల నివారణ



దోమల నివారణపై నాచుగుంటలో అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: కీటక దశలోనే దోమలు నివారించవచ్చని మలేరియా యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. గురువారం ఉంగుటూరుమండలం కాగుపాడు, నాచుగుంట గ్రామాలలో ముందస్తు కీటక నియంత్రణ చర్యలు దోమలు వ్యాప్తి చెందకుండా అడ్డుకట్టు వేయవచ్చని తెలిపారు. డ్రైడేను ప్రతి శుక్రవారం నిర్వహించాలని కోరారు. వెక్టార్ కంట్రోలు హైజీన్ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఫీబా, ధనలక్ష్మి, విజయ తదితరులు పాల్గొనఆనరు.

పరీక్షా ఏర్పాట్ల పరిశీలన

దెందులూరు: పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని దెందులూరు విద్యాశాఖాధికారి ఏవీఎన్‌వీ ప్రసాద్ అన్నారు. గురువారం దెందులూరులో గారపాటి హైమావతి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, ప్రహరీ, బెంచీలు, సౌకర్యాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. 150 మంది రెండు సెంటర్లలో పరీక్షలు రాయనున్నారని ఎంఈఓ ప్రసాద్ అన్నారు. గారపాటి హైమావతి ఉన్నత పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా పల్లా రెడ్డి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా శ్రీదేవిని జిల్లా అధికారులు నియమించినట్లు వివరించారు.

రెండు గ్రామాల్లో కార్డెన్ అండ్ సెర్చ్



కొవ్వలిలో కార్డెన్ అండ్ సెర్చ్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు

దెందులూరు: దలంలోని కొవ్వలి, దోసపాడు గ్రామాల్లో గురువారం పెదవేగి సీఐ కే.శ్రీనివాసకుమార్, దెందులూరు ఎస్సై కె.స్వామి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసకుమార్, ఎస్సై స్వామి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున అన్ని గ్రామాల్లో ప్రజలు ఎక్కడైనా ఇద్దరు, ముగ్గురు కంటే ఎక్కువ మంది ఉండరాదన్నారు. డీజేలు, మైక్‌లు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. బాణసంచా కాల్చడం, నిల్వ ఉంచడం నేరమన్నారు. పోలీస్ నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

త్వరలో విర్డ్ సేవలను విస్తరిస్తాం

ఆస్పత్రి ట్రస్ట్ చైర్మన్ సుధాకరరావు వెల్లడి

ద్వారకాతిరుమల: విర్డ్ హాస్పిటల్లో జనరల్ సర్జరి, ఈఎన్టీలో ఆరోగ్యశ్రీ సేవలను త్వరలో రోగులకు అందుబాటులోకి తెస్తామని హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు తెలిపారు. స్థానిక విర్డ్‌లో చైర్మన్ సుధాకరరావు అధ్యక్షతన గురువారం ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 23 మంది దివ్యాంగులకు కాలిపర్స్, అలాగే ప్రమాదవశాత్తు కాళ్లు పోగొట్టుకున్న వారికి అత్యాధునిక కృత్రిమ అవయవాలను చైర్మన్ సుధాకరరావు, వైస్ చైర్మన్ వేగేశ్న ఆనందరాజు, ట్రస్ట్ సభ్యులు ఐవీఆర్ సుధాకరరావు, వి.నారాయణమూర్తి, ఎంఎం గుప్తా, చెలికాని రాజమోహనరావు, కేఎస్ఎస్ వంశీ, శ్రీవారి దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు అందజేశారు. గుప్తా ఫౌండేషన్ వారి సహకారంతో ఈ కాలిపర్స్‌ను అందజేసినట్టు ఈ సందర్భంగా సుధాకరరావు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు భవ్యాచంద్, హమీద్, బాలాజీ, విహారి, పీవీ నాగేంద్రబాబు, సింధు, గాయత్రి, ఏవో ఉదయ శ్రీ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు మనోవికాస నిలయాలు



భీమడోలులో విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న టీవీ ఉమామహేశ్వరరావు



పెదవేగి గ్రంథాలయంలో గణితంలో ప్రాథమిక సూత్రాలను చిన్నారులకు వివరిస్తున్న దృశ్యం

భీమడోలు: గ్రంథాలయాలు మనోవికాస నిలయాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ తుమ్మల ఉమామహేశ్వరరావు అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో గురువారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఉత్సాహభరిత వాతావరణంలో వేసవి శిక్షణ తరగతులు కొనసాగాయి. భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో తొలుత చిన్నారులకు నీతి కథలు చెప్పారు. సామూహిక పుస్తక పఠనం చేశారు. టీవీ ఉమామహేశ్వరరావు ఇంగ్లిష్ గ్రామర్‌పై పట్టు సాధించేలా తర్ఫీదును అందించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు వల్ల కలిగే బహుళ ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు డీఎన్‌టీ అమర్‌నాథ్, జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పెదవేగిలో..

పెదవేగి: వేసవి సెలవుల్లో గ్రంథాలయాల ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లో గణితంలో ప్రాథమిక సూత్రాలను నైపుణ్యత కలిగి ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులు సంయమనంతో ఉండాలి



పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ బీబీ రవికుమార్

భీమడోలు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా రాజకీయ పార్టీల నాయకులు సంయమనంతో ఉండాలని భీమడోలు సీఐ బీబీ రవికుమార్ అన్నారు. భీమడోలు పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లోని విగ్రహాల నిర్వహణ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులకు జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ముందుస్తు చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమడోలు ఎస్సై వై.సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ జూన్ 6 వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న గ్రామాల్లో 144 సెక్షన్, పోలీస్ యాక్ట్‌లు అమలులో ఉన్నాయన్నారు. ఒకే చోట నలుగురికి మించి ఉండరాదని, కౌంటింగ్ రోజు అనవసరంగా రోడ్లపైకి వచ్చి గొడవలకు సృష్టించి వివాదాలకు కారణమవ్వద్దని సూచించారు.

వైభవంగా వెంకన్న కల్యాణోత్సవాలు





పూర్ణాహుతి పూజల్లో పాల్గొన్న ఆలయ ట్రస్టీ కమిటీ చైర్మన్ దంపతులు, గుండుగొలనులో గరుడ వాహనంలో ఊరేగుతున్న కలియుగ వెంకన్న

భీమడోలు: మండలంలోని గుండుగొలనులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవదాయ,ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన గురువారం ఆలయంలో స్వామి వారిని గరుడ వాహనంపై ఉంచి ఊరేగించారు. ఆలయ పూజారి మంగపతి అచార్యులు పర్యవేక్షణలో సుధీరాచార్యులు, మోహన కృష్ణాచార్యులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో చక్రస్నానం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ట్రస్టీ చైర్మన్ వగ్వాల మీనాకుమారి, అచ్యుతరామారావు విశేష పూజలు చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నీలంశెట్టి రాంబాబు, ఈఓ వంశీ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల మెరుగుకు సమ్మర్ క్యాంపులు దోహదం



చిల్డ్రన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో పాల్గొన విద్యార్థులు, నిర్వాహకులు

ఏలూరు (టూటౌన్): విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.హైమావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.ఠాగూర్ రాజా అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా, విజ్ఞానం, వినోదం అందించే లక్ష్యంతో హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయం, బాలల గ్రంథాలయం, జింగిల్ బెల్ స్కూల్ తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలను గురువారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు. ఈ క్యాంపులలో విద్యార్థులకు చిత్రలేఖనం, సంగీతం, డ్యాన్స్, ఆడపిల్లలకు గుడ్ టచ్, బాడ్ టచ్, సెల్ఫ్ ట్రిక్స్ నేర్పుతున్నట్లు తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు జాతీయ నాయకులు, సంఘ సంస్కర్తల జీవిత విశేషాలు తెలియజేస్తున్నట్లు వివరించారు. చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి పి.దుర్గాప్రసాద్, క్యాంప్ నిర్వాహకులు జి.శారద, సీహెచ్ రాజేశ్వరి, యు.దుర్గా, పవన్ తదితరులు రిసోర్స్‌పర్సన్లుగా బోధిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు సందీప్, ఇస్లామ్, కీర్తి, శోభా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలూరు (టూటౌన్): ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వెన్నవెల్లి వారి పేటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాలునందు సంఘం అధ్యక్షుడు బొల్లే సీతారామయ్య అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా బొల్లే సీతారామయ్య, కార్యదర్శిగా దుగ్గిపోతు రాజాలాల్, కోశాధికారిగా మామిళ్ల రాఘవేంద్రరావు, ఉపాధ్యక్షులుగా దావూరి భాగ్యరెడ్డి, మామిళ్ల దుర్గ, సహాయ కార్యదర్శిగా తాటిపూడి అప్పారావు,ఆర్గనైజింగ్‌కార్యదర్శిగా దోమ పద్మ, ఆఫీసు కార్యదర్శిగా నంబూరి బిజిత ఎన్నికయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదపాడు: మండల పరిధిలోని పెదపాడు సెక్షన్ 33/11 కేవీ పెదపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని గుడపాడు, గోగుంట ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జేపీబీ నజరాజన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 24, 25 తేదీల్లో ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఖాజీగూడెం, గుడిపాడు, వడ్డిగూడెం, గోగుంట, వసంతవాడ, తోటగూడెం. పునుకొల్లు, పరిసర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు టెరిటోరియల్ కమాండర్ రాక

దెందులూరు: దెందులూరు గ్రామానికి సాల్వేషన్ ఆర్మీ టెరిటోరియల్ కమాండర్ కల్నల్ యాకబ్ మసీ, సుమిత్రా మసీలు శుక్రవారం విచ్చేస్తున్నారని సాల్వేషన్ ఆర్మీ ఏలూరు జిల్లా డివిజనల్ కమాండర్ జే.మోషే అన్నారు. గురువారం దెందులూరు సాల్వేషన్ ఆర్మీ స్థలం వద్ద టెరిటోరియల్ కమాండర్ రాక సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో రిటైర్డ్ కల్నల్ జోషే, కె.రమణయ్య, జాకోబు, డీవైఎస్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

బుద్ధుని బోధనలు ఆచరణీయం

ఏలూరు (టూటౌన్): విశ్వ మానవాళికి ప్రేమ తత్వాన్ని, అహింసను బోధించిన బుద్ధుని బోధనలు ఆచరణీయమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేతర అజయ్‌బాబు అన్నారు. స్థానిక సంఘ కార్యాలయం నందు గౌతమ బుద్ధుని జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా బుద్ధుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచ శాంతిని కోరేలా మనుషులందరూ సమానమని చెబుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాతృదేవోభవ సంస్థ కార్యదర్శి కూచిపూడి సత్యనారాయణ, పులుకులూరి చిన్నబాబు, కాశీ గౌతమ్, రాచేటి ఎప్రెయిన్ కుమార్, వినుకొండ సంజన, అరవిస్, టైటాస్ రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న 60 మంది క్లాప్ ఆటోల డ్రైవర్లకు గత నెల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిసెంబర్ సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని కోరుతూ గురువారం ఏలూరు నగరపాలక సంస్థ వెహికల్ డిపో వద్ద క్లాప్ ఆటో డ్రైవర్లు ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సోమయ్య మాట్లాడుతూ క్లాప్ ఆటోల డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఆయన కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 27 నుంచి నిరవధిక ఆందోళనలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటోల డ్రైవర్లు రాజు, గణేష్, సుగుణరావు, సుబ్బారావు, రాజేష్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలి

ఏలూరు రూరల్: ఉపాధి హామీ పథకం పనులను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏలూరు రూరల్ మండలం కోమటిలంక సర్పంచ్ తెనాలి యోహాన్ కోరారు. ఈమేరకు గురువారం ఆయన ఏలూరు మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓని కలిసి మాట్లాడారు. గ్రామంలో మద్దుల రత్నం, టీడీపీ నాయకుడు ముంగర నాగరాజు, పెనుగొండ శేఖర్, జొన్నగడ్డ రాజేష్ అనే వ్యక్తులు ఉపాధి పనులు చేస్తున్న కూలీలను రెచ్చగొట్టి పనులు అడ్డుకుంటున్నారని వివరించారు. పనులు చేయకుండానే మస్తర్లు వేసి వేతనాలు చెల్లించాలని మేట్లపై ఒత్తిడి చేస్తున్నారని తెలియజేశారు. వృద్ధులు, వికలాంగులతో చిన్నపాటి పనులు చేపట్టి మస్తర్లు వేస్తుంటే, అక్రమాలు జరిగినట్టుగా పత్రికల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ మేట్ సహకారంతో కూలీల మధ్య వర్గ వైషమ్యాలు సృష్టిస్తున్నారని అన్నారు. పనులు చేయకుండానే తమకు నచ్చిన కూలీలకు మస్తర్లు వేసి వేతనాలు చెల్లించాలని మేట్లపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మాట వినని మేట్లను తొలగించేందుకు అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి పనులు కీలకభూమిక పోషిస్తున్నాయని, ఉపాధి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సెల్‌వెల్ సీఈఓ ఎండీ మెహరాజ్

పెదపాడు: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సెట్‌వెల్ సీఈఓ ఎండీ మెహరాజ్ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు డీఎల్‌టీసీ(ఐటీఐ)లో విద్యార్థులకు గురువారం వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ నేషనల్ కెరీర్ సర్వీసు కౌన్సిలర్ జి.ప్రవీణ్‌కృష్ణ, వొకేషనల్ గైడెన్స్ కోర్సు సీఈఓ వి.వరలక్ష్మి మాట్లాడుతూ ఐటీఐ విద్యార్థులు స్కిల్ వర్క్ బాగా నేర్చుకుని స్వయం ఉపాధి పొంది తద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉగాది రవి, పర్యవేక్షకుడు కేజే కెనడీ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితురాలికి పరామర్శ



రమాదేవిని పరామర్శిస్తున్న ఘంటా ప్రసాదరావు

పెదపాడు: మండలంలోని పెదపాడు గ్రామ సచివాలయ కన్వీనర్ రెల్ల రమణ భార్య రమాదేవిని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు పరామర్శించారు. ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని ఆసుపత్రిలోనే విశ్రాంతి తీసుకుంటున్న రమాదేవిని గురువారం ఆసుపత్రికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్‌తో మాట్లాడి ఆమెకు మెరుగైన వైద్యం, సదుపాయాలు కల్పించాలని కోరారు.